

కళాశాల పాలకవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి - పెనుమంట్ర

తమ కళాశాల నూతన పాలకవర్గం ఏర్పాటు చేసినట్లు ద్వారంపూడి సుబ్బిరామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆంధ్రా అసోసియేషన్ (యుకె) అధ్యక్షుడు తేతలి వీర రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం కళాశాల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం పాలకవర్గానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. అధ్యక్షునిగా డాక్టర్ తేతలి గుర్రెడ్డి, ఉపాధ్యక్షునిగా పోతంశెట్టి వెంకటమురళీకృష్ణారెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా తమనంపూడి రామారెడ్డి, కన్వీనర్‌గా కొవ్వూరి లింగారెడ్డి, జాయింట్ సెక్రెటరీగా కర్రి బుల్లిరామిరెడ్డి, సభ్యులు వెలగల సుదర్శన్‌రెడ్డి, పడాల భువన సుందర్‌రెడ్డి, ద్వారంపూడి నాగిరెడ్డి, ఎస్‌వి.రామకృష్ణారెడ్డిలను ఎంపిక చేశామని వివరించారు.

జల క(ళ)లే..!

మెట్ట ప్రాంత రైతులకు ప్రభుత్వం ఝలక్

అక్కరకు రాని వైఎస్ఆర్ జలకళ

బోర్లు వేయరు.. వేసిన బోర్లకు డబ్బులివ్వరు

పెండింగులో రూ.30 కోట్లు బకాయిలు

నిర్ధేశిత లక్ష్యానికి.. కార్యాచరణకు పొంతన కరువు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వైఎస్ఆర్ జలకళ పథకం రైతులకు అక్కరకు రావడం లేదు. ప్రభుత్వం ప్రకటనలకు,, క్షేత్రస్థాయిలో కార్యాచరణకు ఏమాత్రం పొంతన లేకుండాపోయింది. ఇటీవల జరిగిన డిఆర్‌సి (జిల్లా సమీక్షా కమిటీ) సమావేశంలో ఎంఎల్‌ఎలు అంతా జలకళ పథకం అమలు తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేయడమే దీనికి నిదర్శనం. ఈ పథకంలో బోర్లు వేసే కాంట్రాక్టర్లు ఎవరో కూడా ఎంఎల్‌ఎలకే తెలియని పరిస్థితి ఉంది. 2020 సెప్టెంబర్‌లో వైఎస్ఆర్ జలకళ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దాదాపు మూడేళ్ళ కావొస్తోంది. ఇప్పటి వరకూ జిల్లాలో నిర్ధేశించుకున్న లక్ష్యానికి.. జరిగిన పనికి ఏమాత్రం సంబంధం లేకుండా పోయింది. జిల్లాలో మొత్తం 3,705 బోర్లు జలకళ పథకం ద్వారా వేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ 1200 బోర్లు కూడా పూర్తి కాలేదు. పూర్తయినట్లు పేర్కొంటున్న బోర్లకు విద్యుత్ సర్వీసులు సైతం ఇవ్వని దుస్థితి నెలకొంది. జలకళలో వేసిన బోర్లు వినియోగంలోకి వచ్చిన పరిస్థితి లేకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. రెండున్నర ఎకరాల నుంచి ఐదెకరాల వరకూ ఉన్న ప్రతి రైతూ జలకళలో బోరు వేసుకునేందుకు అర్హులే. బోర్లు వేసుకునేందుకు దరఖాస్తు చేసుకుని ఏళ్లు గడుస్తున్నా బోర్లు మాత్రం వేయడం లేదు. ఈ పథకంలో బోర్లు వేసే కాంట్రాక్టర్లు ఎవరో కూడా తెలియని పరిస్థితి ఉంది. కాంట్రాక్టర్లపై అధికారుల పర్యవేక్షణ లేకుండాపోయింది. ఇప్పటి వరకూ జలకళలో రూ.40 కోట్లు పని జరిగితే రూ.30 కోట్లు పెండింగ్ బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. దీన్నిబట్టి జలకళ అమలు తీరు ఏమిటో ఇట్టే అర్థమవుతోంది. తొలుత జలకళలో బోర్లు వేసుకునే రైతులకు విద్యుత్ కనెక్షన్ ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. తర్వాత విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం లేదని చావుకబురు చల్లగా చెప్పింది. బోరు వేసుకునే క్రమంలో అత్యధిక ఖర్చు విద్యుత్ సర్వీసుకే అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు.

ఊరించి... ఉసూరుమన్పించారు..!

జలకళ పథకం కింద రైతులకు ఉచిత బోర్లు వేస్తున్నట్లు ప్రభుత్వం చేసిన ఆర్భాటం అంతాఇంతా కాదు. బోర్లు వేసుకునే స్థోమత లేని రైతులంతా జలకళ పథకం ద్వారా బోరు వేసుకోవచ్చునని ఎంతో ఆశపడ్డారు. ఈ పథకాన్ని మొత్తం నీరుగార్చే యడంతో రైతులు ఉసూరుమంటున్న పరిస్థితి నెలకొంది. ఉచితంగా బోర్లు వేస్తామని చెప్పి ప్రభుత్వం వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జరిగిన డిఆర్‌సి సమావేశంలో ఎంఎల్‌ఎలు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకైనా జలకళ పథకంలో వేసే బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా తీర్మానం చేయాలం టూ అడగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడే జలకళ పథకాన్ని ప్రభుత్వం నీరుగార్చడంపై రైతుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. కాంట్రాక్టర్లపై డ్వామా అధికారులకు సైతం కనీస అజమాయిషీ లేకుండా పోయిందనే విమర్శలు రైతుల నుంచి విన్పిస్తున్నాయి. దెందులూరు, చింతలపూడి వంటి నియోజ కవర్గాల్లో బోర్లు వేసుకునేందుకు ఎంతోమంది రైతులు ఎదురు చూస్తున్నట్లు ప్రజాప్రతినిధులే చెబుతున్నారు. జలకళ పథకం అమలు ఏవిధంగా ఉందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జలకళ పథకంలో బోర్లు కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే బోర్లు వేసేలా చర్యలు తీసుకుంటే ఎంతోమంది రైతులకు మేలు జరుగుతుంది.

రబీ ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి - భీమవరం

రబీ ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జుత్తిగ నరసింహమూర్తి, ఆకుల హరేరామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కోతలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్నా ఇప్పటికీ ఆర్‌బికెల వద్ద ఒక్క గోనె సంచె కూడా లేదని విమర్శించారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఇప్పటికీ సరైన సమాచారం ఇవ్వకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారని పేర్కొన్నారు. మండలంలో ఏ మిల్లులకు ఎంత ధాన్యం తోలాలి అనే విషయం ఇంకా స్పష్టత లేకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతులు ధాన్యాన్ని రోడ్ల ప్రక్కన పుంత రోడ్లలో నిల్వ చేసి కాపలాలు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు 50 నుండి 60 బస్తాలు దిగుబడి వస్తుందని, దీనికోసం 115 సంచులు అవసరమవుతాయని, అయితే ప్రభుత్వం 75 సంచులు మాత్రమే కేటాయించడం రైతుని అధోగతి పాలు చేయడమేనని పేర్కొన్నారు.

ఒకపక్క ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ప్రకటనలు చేస్తూ రైతులను మోసగిస్తున్నారని ఎద్దేవా చేశారు. వెంటనే జిల్లా అధికారులు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు అవసరమైన సంచులు, రవాణా, హమాలీ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.


20న సామాజిక చైతన్య పాదయాత్ర

పాలకొల్లు నుంచి నరసాపురం వరకూ : ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల 20న చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా పాలకొల్లు నుంచి నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సామాజిక చైతన్య పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు చెప్పారు. తన కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. దళితులు, బిసిలు, మైనారిటీల ఇబ్బందులను సబ్‌కలెక్టర్ దృష్టికి తెచ్చేందుకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టిడిపి హయాంలోనే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు. ఎస్‌సిలకు రావాల్సిన నిధులు ఇతర పథకాలకు మళ్లించారని, బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించారని, అందుకే వారంతా ఇప్పటికే నిర్వహించిన యాత్రల్లో పెద్దసంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.

సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు కర్నేన గౌరునాయుడు, నేతలు ధనాని సూర్యప్రకాష్, పాముల రజనీకాంత్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నేతలు, బాలలు

కందుకూరి జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - తణుకు రూరల్

సంఘ సంస్కర్త వీరేశలింగం జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు అన్నారు. వేల్పూరులో కందుకూరి వీరేశలింగం 175వ జయంతి వేడుకను స్థానిక ప్రజాసంఘాలు భవనంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, బాలల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ బాలికల విద్య, వితంతువులకు పునర్వివాహం కోసం వీరేశలింగం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.

కొందరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం మూఢనమ్మకాల వైపు ప్రజల దృష్టిని మరల్చి కొన్ని మతతత్వ శక్తులు, కాషాయ మూకలు మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఈ విధానాలను తిప్పికొట్టడమే కందుకూరికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు.

అచ్ఛేదిన్ కాదు.. సచ్ఛేదిన్

బిజెపి ప్రభుత్వ తీరుపై ప్రచార భేరిలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - పాలకొల్లు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. ఆదివారం పాలకొల్లులో ప్రచార భేరిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్షాలైన టిడిపి, జనసేనలు కేంద్ర ప్రభుత్వం, మోడీ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించి పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అచ్ఛేదిన్ అంటూ ప్రచారం చేసి గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ప్రజలకు సచ్ఛేదిన్ తీసుకొచ్చిందని విమర్శించారు. ధరలు, నిరుద్యోగం తగ్గిస్తామని చెప్పి వాటిని పెంచుకుంటూ పోతోందని విమర్శించారు. రైతులు గిట్టుబాటు ధర కోసమే కాకుండా పంట అమ్ముకోవడానికి పోరాటం చేయాల్సిన దుస్థితి బిజెపి ప్రభుత్వ హయాంలో ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, సిపిఎం మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, నేతలు బాతిరెడ్డి జార్జి, వలవల శ్రీరామ్మూర్తి, దేవ సుధాకర్, మాచవరపు సుబ్బారావు, సుగుణ, రత్నంరాజు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: 'ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో ఆదివారం పట్టణంలో మూడోరోజు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి యాత్ర శివాలయం వీధి, జువ్వలపాలెం, రిక్షా పుంత, శ్రీదేవి పుంత, సవిత్రుపేట, నరసింహారావుపేట, నవ్వారుపేట, తాళ్లముదునూరుపాడు వార్డుల్లో సాగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ దేశానికి కాపలాదారుగా ఉంటానని ఎన్నో మోసపూరిత మాటలు చెప్పి ప్రధాని మోడీ దేశాన్ని కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. కార్యక్రమంలో జవ్వాది శ్రీను, జవ్వాది శివ, శిద్దిరెడ్డి శేషుబాబు, చిట్టేటి సత్యనారాయణ, పోతు శ్రీను, అల్లం రాము, దాస్యం రాము, రావూరి బాబీ, సత్యనారాయణ పాల్గొన్నారు.



పాలకొల్లులో..

పాలకోడేరు: కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ సిపిఎం, సిపిఐ చేపట్టిన రాజకీయ ప్రచారభేరి మండలంలో మూడో రోజు ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆసిరియ్య, నేతలు మాట్లాడారు. కార్యక్రమంలో పల్లెం భీమన్న, సుబ్బారావు, అప్పారావు పాల్గొన్నారు.

తణుకురూరల్: దేశ స్వాతంత్రాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోడీకి పాలించే అర్హత లేదని సిపిఎం, సిపిఐ నేతలు విమర్శించారు.



తణుకులో..

ఆదివారం స్థానిక ఉండ్రాజవరం జంక్షన్, గణేష్ చౌక్, శివాలయం, మార్కెట్ ప్రాంతాల్లో రాజకీయ ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పివి.ప్రతాప్, సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో కనీస పాత్ర లేని వారు దేశాన్ని పాలించడం సిగ్గుచేటన్నారు. ప్రజల కష్టాలు గురించి పట్టించుకోకుండా కేవలం మతం పేరుతో ప్రజలను చీల్చి అధికారంలోకి బిజెపి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుబ్బల వెంకటేశ్వరరావు, బి.కిషోర్, బి.మురళి, ఎన్.అప్పారావు, సిపిఎం నాయకులు గార రంగారావు, కామన మునిస్వామి, త్రిమూర్తులు, రమణ, సాంబశివరావు, సూరిబాబు పాల్గొన్నారు.

ఉండి: వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర బడ్జెట్లో ఆ రంగానికి మొండిచెయ్యి చూపారని సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం పాములపర్రు గ్రామంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు మోడీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కోత విధించిందన్నారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్కా వెంకటేశ్వర్లు, చిప్పాడ బుచ్చేశ్వరరావు, ఇర్రింకి శ్రీరామ్మూర్తి, చిన్నవీరప్ప, నాగేశ్వరరావు, పరశురామయ్య పాల్గొన్నారు.

పెంటపాడు: కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన ప్రచార భేరి యాత్ర వాల్‌పోస్టర్‌ను ప్రజాసంఘాల కార్యాలయం వద్ద ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కలింగ లక్ష్మణరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు మాట్లాడుతూ మండలంలో 22 గ్రామాల్లో జీపు ప్రచార యాత్ర నిర్వహిస్తామన్నారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు వ్యక్తులకు అతి కారుచౌకగా కట్టబెట్టడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సాగే ప్రచార యాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బంకురు నాగేశ్వరరావు, సత్తి కోదండరామిరెడ్డి, యండ్రపు కృష్ణ, పెనగంటి దుర్గ, బండారు శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు, కొణతాల నాగరాజు, డి.సుబ్బారావు, ఉయ్యూరి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గణపవరం: మోడీని సాగనంపకపోతే ప్రజల జీవితాలు మరింత దుర్భరమవుతాయని సిపిఎం మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి అన్నారు. ప్రచారభేరి యాత్ర ఆదివారం కేశవరం చేరుకుంది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు గ్రంథాలయం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నరాలశెట్టి రామకృష్ణ, సుబ్రమణ్యం, సంజీవరావు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెంలో



తోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న తోట సీతారామలక్ష్మి

రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం లూథరన్ హై స్కూల్ గ్రౌండ్‌లో రెస్ట్‌హౌస్ రోడ్డు యువత ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మొదట బ్యాటింగ్ చేయగా టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి బౌలింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ పేరిట గత 20 సంవత్సరాలుగా వేసవిలో రెస్ట్‌హౌస్ రోడ్ ఎన్టీఆర్ యువత క్రీడా స్ఫూర్తితో వారం రోజులపాటు టెన్నిస్‌బాల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సూర్యమిత్ర ఎగ్జిమ్స్ అధినేత యర్రింకి సూర్యారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, టౌన్‌హాల్ కార్యదర్శి గ్రంధి సురేష్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గనిరెడ్డి త్రినాథ్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో మైలాబత్తుల ఐజాక్‌బాబు, విజ్జురోతి రాఘవులు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఇందుకూరి సుబ్రమణ్యంరాజు, కోపల్లె సర్పంచి బూడి పరాలు, మద్దుల రాము, ముచ్చకర్ల శివ, కౌరు పథ్వీశంకర్, మెంటే వంశీ, చెల్లబోయిన గోవిందు,అంగర వెంకట్, సంఘ సేవకులు అల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.



కందుకూరికి నివాళులర్పిస్తున్న నేతలు

సకల కళల సమాహారం నాటకం

తొలి తెలుగు నాటకకర్త కందుకూరి

నాటకరంగ దినోత్సవంలో కత్తుల రామ్మోహన్‌రావు

ప్రజాశక్తి - పాలకొల్లు

సకల కళల సమాహారం నాటకం అని పాలకొల్లు నటీనట సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు కత్తుల రామ్మోహన్‌రావు అన్నారు. సమాఖ్య ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ గుడాల హరిబాబు సభకు స్వాగతం పలుకగా తొలి తెలుగు నాటకరంగ రూపశిల్పి కందుకూరి వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభాధ్యక్షులు కత్తుల రామ్మోహన్‌రావు మాట్లాడుతూ తొలి తెలుగు నాటకం 'వ్యవహార ధర్మబోధిని' ప్రదర్శనకు (1880) ఆద్యుడు వీరేశలింగం అని, తెలుగు నాటకరంగానికి ఆయన పితామహుడు అని చెప్పారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినం ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కళాకారుడు శివాల రామారావును ఘనంగా సత్కరించారు. విశ్రాంత కళాశాల ప్రిన్సిపల్ చేగొండి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తెలుగు నాటకరంగం నాడు- నేడు గురించి వివరించారు. కార్యక్రమంలో ఉన్నమట్ల కపర్ది, రాజా తాతయ్య, కొల్లు నరసింహామూర్తి, సారిక రామచంద్రరావు, పుత్సల నాగలింగేశ్వరరావు, జాగు సత్యనారాయణ, పఠాన్ ఖలేశావలి, మామిడిశెట్టి శ్రీనివాస్, కోలాటి పెడ్డిరాజు, జిఎస్ఎన్.రవి, మాదిరెడ్డి శ్రీనివాస్, అంబటి రాజు మాట్లాడారు.

రూ.కోటిన్నరతో పాఠశాల అభివృద్ధి

కోపల్లె హైస్కూల్ పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - కాళ్ల

కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల విరాళాలు రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించుకున్నామని పూర్వవిద్యార్థి కొత్తపల్లి బంగార్రాజు అన్నారు. ఆదివారం కోపల్లె హైస్కూల్ పూర్వ విద్యార్థులు (1967-1972) హైస్కూల్లో కలిసి తమ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ వృత్తులు, వ్యాపారులు, ఉద్యోగాల్లో స్థిరపడిన వారంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో సందడి చేశారు. సుమారు వంద మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులైన కృష్ణంరాజు, అప్పలరాజును సత్కరించారు. కోపల్లె హైస్కూల్‌ను జూనియర్ కళాశాలగా తీర్చిదిద్దాలని, తమ వంతు ఆర్థిక సహాయం అందించి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పూర్వ విద్యార్థుల కమిటీని ఏర్పాటు చేశారు. కోఆర్డినేటర్‌గా కొత్తపల్లి బంగార్రాజు, సభ్యులుగా చిలకలపల్లి కట్లయ్య, వేగేశ్న రామరాజు, సిహెచ్ఎన్.శంకర్రావు, జవ్వాది సత్యనారాయణ, రెడ్డిపల్లి సత్యనారాయణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జక్కరం గ్రామ సర్పంచి కూచంపూడి పద్మావతి లక్ష్మీపతిరాజు, వేగేశ్న పుష్పవతి, పి.సత్యనారాయణరాజు, మంతెన సుబ్బరాజు, కోపల్లె హైస్కూల్ ఉపాధ్యాయుడు గాదిరాజు కనకరాజు పాల్గొన్నారు.



హాజరైన పూర్వ విద్యార్థులు



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పాలకోడేరు

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెన్నాడు సర్పంచి చిల్లా అనూష సత్యనారాయణ సూచించారు. పెన్నాడలో భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో వైద్యులు రవి గుజ్జు ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సర్పంచి అనూష సత్యనారాయణ ప్రారంభించారు. శిబిరంలో బిపి, సుగర్, ఇసిజి, రక్త పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైనవారికి మందులను అందించారు. ఈ కార్యక్రమానికి బైట్ ప్రిన్సిపల్ కొప్పర్తి సురేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మనోహర్, పాలకవర్గ సభ్యులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.


ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

కవురు శ్రీనివాస్‌కు యుటిఎఫ్ సత్కారం

ప్రజాశక్తి - వీరవాసరం

ఉపాధ్యాయ సమస్యల పట్ల, వాటి పరిష్కారం పట్ల చొరవ చూపాలని యుటిఎఫ్ వీరవాసరం మండల శాఖ నాయకులు కవురు శ్రీనివాస్‌ను కోరింది. ఈ మేరకు ఆదివారం ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్‌ను యుటిఎఫ్ వీరవాసరం మండల శాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉందన్నారు. శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని యుటిఎఫ్ ఆకాంక్షించింది. అనంతరం పంపాన సాయిబాబు కవురు శ్రీనివాస్ పాల్గొన్న పత్రిక క్లిప్‌లతో రూపొందించిన పుస్తక జ్ఞాపికను శ్రీనివాస్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జివి.రామనుజరావు, మండల అధ్యక్షుడు జివి.రమణ, ప్రధాన కార్యదర్శి ముద్దరక శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి డి.వుల్లారావు, బాజంకి కృష్ణారావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నుదురుపాటి భానుమూర్తి, వీరవల్లి భాస్కరరావు, పంపాన సాయిబాబా, బోను అచ్చియ్య, ఎం.దుర్గారావు, నేలపాటి ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు పూలే ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలానికి చెందిన ఇరువురు ప్రధానోపాధ్యాయులు జ్యోతిరావు పూలే ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకున్నారు. వారతిప్పలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీపర్ల సూర్యప్రకాష్, లక్కు వారితోటలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. బుజ్జిబాబు తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిద్దరిని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.


అవార్డు అందుకుంటున్న సూర్యప్రకాష్


అవార్డు అందుకుంటున్న బుజ్జిబాబు

అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి - పాలకొల్లు

అగ్నిమాపక వారోత్సవాలు మూడో రోజు పాలకొల్లు అగ్ని మాపక కేంద్రం సారధ్యంలో వరిధనం రోడ్డులోని శ్రీసూర్య టవర్స్, సాయిశ్రీ అపార్ట్‌మెంట్ వద్ద నివాసితులకు అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గృహాల్లో ఎల్‌పిజి వాడటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వంటగదిలో ఎల్‌పిజి లీకై అగ్నిప్రమాదం సంభవిస్తే అదుపు చేసే విధానం సిబ్బంది డెమో ద్వారా వివరించారు. అక్కడ నివాసితులతో మంటలను అదుపు చేయించారు. వివిధ రకాల అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపకశాఖ వారి వద్ద ఉన్న వివిధ రకాల మంటలు అదుపు చేసే విధానాలను డెమో ద్వారా నివాసితులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్స్ సంఘ అధ్యక్షులు మట్టపర్తి హనుమంతరావు, జి.రామ్మోహనరావు, కిరణ్, పాలకొల్లు అగ్నిమాపక కేంద్రం సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వైవి.జానకిరామ్ పాల్గొన్నారు.

శ్రీరంగనాయకులకు నివాళి

ప్రజాశక్తి - వీరవాసరం

రూ.కోట్ల విలువైన ఆస్తిని ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పేందుకు దానం చేసిన గొప్ప దాత కీర్తిశేషులు, మాజీ సర్పంచి మద్దాల శ్రీరంగనాయకులు అని వీరవాసరం సర్పంచి చికిలే మంగతాయారు కొనియాడారు. శ్రీరంగనాయకులు 20వ వర్ధంతిని మద్దాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు చెరువు సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రంగనాయకులు గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు మద్దాల సత్యనారాయణమూర్తి, మాజీ సర్పంచి వీరవల్లి రామకృష్ణ, ఎఎంసి డైరెక్టర్ మతల కాశీ, నూకల కనకారావు, కూనపరెడ్డి జయరాజు, కెవిఎల్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయం కిటకిట

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న బండి ముత్యాలమ్మ ఆలయం ఆదివారం యాత్రికులతో కిటకిటలాడింది. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి కానుకలు మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి దెందుకూరి రామకృష్ణంరాజు, ఛైర్మన్ కొల్లాటి రామారావు, పాలకవర్గ సభ్యులు, ఆలయ సిబ్బంది యాత్రకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. బండి ముత్యాలమ్మను కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్, టిడిపి నరసాపురం నియోజకవర్గ నాయకులు కొవ్వలి యత్తిరాజ రామ్మోహన్ నాయుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రామ్మోహన్ నాయుడు ఇటీవల అమెరికా నుంచి నరసాపురం వచ్చారు. ఈ సందర్భంగా ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి కానుకలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆయనతో పాటు ఆ పార్టీ మొగల్తూరు మండల శాఖ అధ్యక్షులు గుబ్బల నాగరాజు, పాల రాంబాబు, గోపాలం, పొన్నపల్లి శివ, బొల్లా చంటి, డోల్లా రత్నంరాజు, దంపనబోయిన సత్యనారాయణ ఉన్నారు.

కాళ్లకూరులో అఖండ అన్న సమారాధన

ప్రజాశక్తి - కాళ్ల

అన్నసమారాధనలు నిర్వహించడం అభినందనీయమని ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు, డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. కాళ్లకూరు గ్రామంలో గ్రామస్తులు, దాతలు, భక్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోలేరమ్మ జాతర మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం అఖండ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి సీనియర్ నాయకులు గోకరాజు రామరాజు, జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, ఆర్‌ఎస్‌ఎస్ గోదావరి విభాగ్ సంచాలక్ మంతెన రామచంద్రరాజు, వైసిపి నాయకులు పాతపాటి వాసు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అఖండ సమారాధనకు చుట్టూ చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలాద్రిరాజు, గాదిరాజు శ్రీనివాసరాజు, కోస్టల్ సోమరాజు, కాళ్లకూరు ఆలయ ఛైర్మన్ డివి.కృష్ణంరాజు, ధర్మకర్తలు, పి.కుమార్‌రాజు, పోలేరమ్మ ఆలయ ధర్మకర్తలు గాదిరాజు నాగరాజు, గోకరాజు మురళీకృష్ణంరాజు, పి.వెంకటసత్యనారాయణరాజు, వేగేశ్న ఉమాశంకర్‌రాజు, ఉప సర్పంచి నడింపల్లి ప్రదీప్‌రాజు, పి.కుమార్‌రాజు, వేగేశ్న విజయరామరాజు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర ఆలయంలో ఆదివారం నిర్వహించిన అఖండ అన్నసమారాధనను జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. భక్తులు పెద్దఎత్తున అన్నసమారాధనలో పాల్గొన్నారు. మహిళలు భారీగా తరలివచ్చారు. ఆలయ ఛైర్మన్ కోరాడ శ్రీనివాస్, ఇఒ యాళ్ల సూర్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. మేకా శేషుబాబు, యడ్ల తాతాజీ, చెల్లెం ఆనంద ప్రకాష్, జోగి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


పరీక్షలు చేస్తున్న వైద్యులు


'మానవత' ఆధ్వర్యాన ఉచిత దంత వైద్య శిబిరం

పెనుగొండ : పెనుగొండ మండల శాఖ మానవత ఆధ్వర్యంలో రెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని డాక్టర్ బాలచందర్‌సాదే ప్రారంభించారు. ప్రముఖ దంత వైద్యులు మేడపాటి మురళీకోగిరెడ్డి 49 మందిని పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో తానేటి భాస్కర్ కుమార్, నరసింహమూర్తి, కర్రి నరేంద్రరెడ్డి, మండల చైర్మన్ తేతల విజి.రంగారెడ్డి (దొరబాబు), తానేటి దివాకర్, తాడి రమేష్, కొప్పిశెట్టి సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి సభ్యులు కొత్త సత్యనారాయణమూర్తి, మానవత పెనుమంట్ర మండల గౌరవ అధ్యక్షులు పడాల జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పెనుగొండ


పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల అధ్యక్షులు నాగిరెడ్డి గంగారావు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలని పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన ఆదివారం మద్దతు తెలిపారు. పంచాయతీ పార్కు వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నీలాపు ఆదినారాయణ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం మండల అధ్యక్షులు గంగారావు

పేరుపాలెం బీచ్‌లో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం బీచ్ ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడింది. పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు ఉదయమే బీచ్‌కు చేరుకున్నారు. సముద్ర స్నానాలు చేసి సేదతీశారు. ఒడ్డున ఉన్న ఆలయాలను దర్శించుకుని సరివి, కొబ్బరితోటల్లో సహపంక్తి భోజనాలు చేశారు.


పేరుపాలెంలో బీచ్‌లో పర్యాటకుల సందడి

సామాజిక సమస్యగా వక్రీకరించడం దారుణం

గొరగనముడి రజక సంఘం

ప్రజాశక్తి - పాలకోడేరు

గొరగనమూడి గ్రామ వాలంటీర్ బి.దుర్గ స్థల వివాదాన్ని సామాజిక సమస్యగా వక్రీకరించి గ్రామంలో అశాంతికి కారణమవుతుందని గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులు ఆరోపించారు. గొరగనమూడి గ్రామానికి చెందిన వాలంటీర్ దుర్గ తన వ్యక్తిగత సమస్యపై ఇటీవల జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. ఆమెతో పాటు రజక కార్పొరేషన్ డైరెక్టర్, సంఘ నాయకులు వెళ్లడంతో కుల రంగు పులుముకోవడంపై సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో గొరగనమూడి గ్రామ సచివాలయం వద్ద ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కన్నెపల్లి గౌరీశంకర్ మాట్లాడుతూ వాలంటీర్ దుర్గకు గ్రామంలో స్థల వివాదం ఉందన్నారు. గతంలో గ్రామ పెద్దల సమక్షంలో స్థల వివాదం పరిష్కారమైందని, దీనికి సంతృప్తి చెందని ఆమె మాజీ సర్పంచి చెల్లబోయిన పాపారావు, సర్పంచి గొట్టుముక్కల శివరామరాజు, గోడి పెద్దిరాజు, మరి కొందరు పెద్దల వ్యక్తిగత గౌరవాన్ని కించపరచేలా సామాజిక మాధ్యమాల్లో అసత్య పోస్టులు పెట్టిందన్నారు. కులమతాలకు అతీతంగా అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల భావనతో జీవిస్తున్నామని, అయితే దుర్గ గ్రామంలోని సామాజిక తరగతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. దుర్గ చేస్తున్న ఆరోపణలు రజక సంఘానికి సంబంధం లేదన్నారు. ఆమెకు నిజంగా అన్యాయం జరిగితే సంఘం తరపున పోరాడతామన్నారు. ఆమె స్థల సమస్యను మొత్తం సామాజిక తరగతికి అంటకట్టడం సరికాదన్నారు. రాష్ట్ర, జిల్లా రజక సంఘ పెద్దలు ఈ విషయంపై పునరాలోచించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ రజక సంఘం ఉపాధ్యక్షుడు కన్నేపల్లి శ్రీనివాసరావు, మాజీ సంఘ పెద్ద దంగేటి ప్రసాద్, సభ్యులు కన్నేపల్లి సీత, డి.కుమారి, సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రజక సంఘం అధ్యక్షుడు గౌరీశంకర్


మాట్లాడుతున్న జక్కంశెట్టి సత్యనారాయణ

ఉపాధి హామీ పనులు చూపాలి


ప్రజాశక్తి - భీమవరం రూరల్

మున్సిపాలిటీలో విలీనం పేరుతో ఉపాధి హామీ కూలీలకు ఉపాధి పని చూపించకపోవడం కూలీలకు నష్టం చేయడమేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, సిఐటియు భీమవరం మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని తాడేరు గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమావేశం ఎన్.సుందరమ్మ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, శ్రీనివాసులు మాట్లాడుతూ 2021 వరకు ఇక్కడ ఉన్న కూలీలకు పనులు చూపించారని, తర్వాత భీమవరం మున్సిపాలిటీలో కలిసిందనే పేరుతో ఇక్కడ కూలీలకు పనులు లేకుండా చేయడం కూలీలను మోసగించడమేనన్నారు. వ్యవసాయ పనులు యంత్రాలతో చేయడంతో కూలీలకు ఉపాధి హామీ పని కీలకంగా మారిందన్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి కొత్తగా కలిసిన గ్రామాల్లో ఉన్న కూలీలకు వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో కొత్తగా కలిసిన అన్ని గ్రామాల్లో కూడా పనులు కల్పించేలా జిల్లా డ్వామా పీడీ చర్యలు చేపట్టాలని వారు కోరారు. లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తిరుమల వాసు, శ్రీనివాస్, సావిత్రి పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - ఉండి

ఇటీవల కాలంలో ఉండి కొత్తపేటకు చెందిన సిరిపరపు దుర్గసౌమ్య విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయ పడగా కుటుంబ సభ్యులు ప్రయివేట్ హాస్పిటల్‌లో చికిత్స చేయించారు. చికిత్సకు అధిక ఖర్చు అవ్వడంతో చిన్నారి కుటుంబీకులు వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు దృష్టికి తీసుకెళ్లి తమకు సహాయం అందించాలని కోరారు. సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నరసాపురంలో పర్యటనలో భాగంగా పివిఎల్.నరసింహరాజు ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్నితీసుకెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్‌లో నిధులు కేటాయించాలని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిరిపరపు దుర్గ సౌమ్య చికిత్స నిమిత్తం రూ.3.80 లక్షల చెక్కును పంపించారు. ఆ చెక్కును ఆదివారం సిరిపరపు దుర్గ సౌమ్య కుటుంబానికి పివిఎల్.నరసింహరాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య ఆరోగ్యానికి సంబంధించి ఆరోగ్యశ్రీ లో లేని అధిక ఖర్చుతో కూడుకున్న చికిత్సలకు సిఎం రిలీఫ్ ఫండ్‌లో నిధులు కేటాయించి బాధితులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉండి ఉప సర్పంచి గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ, బడుగు బాలజీ, కరిమెరక శివ నాగరాజు, కరిమెరక మల్లికార్జున, మల్లువలస వీరవెంకట సత్యనారాయణ, సిరికి ఎర్రయ్య, నగుడు సురేష్ పాల్గొన్నారు.


చిన్నారికి చెక్కు అందిస్తున్న పివిఎల్.నరసింహరాజు

పాందువ్వలో 'జగనన్నే మా భవిష్యత్తు'

ఉండి : పాందువ్వ పంచాయతీ పరిధిలోని వివిధ వార్డుల్లో మాజీ సర్పంచి, వైసిపి గ్రామ అధ్యక్షులు అల్లూరి వెంకట రామరాజు(రాంబాబు) ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు అల్లూరి రామరాజు మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలనలో ప్రజలకు మేలు జరిగే విధంగా అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. ఆ సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు ప్రజలకు మరొక్క సారి వివరించాలని చెప్పారు. వైసిపి పాందువ్వ గ్రామ సహాయ కార్యదర్శి తమ్మినేని యువసేన ప్రతినిధి అరివెల్లి బలరాముడు మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్లి స్టికర్లు అంటించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బరాజు, కూన రాయుడు, అరివెల్లి నాగేశ్వరరావు, వాలంటీర్లు చిలకలపల్లి శివప్రసాద్, కొప్పిసెట్టి లక్ష్మి పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

పాలకొల్లు : పాలకొల్లు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ జిల్లా-201 కార్యవర్గ సమావేశం పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి వాకర్స్ జిల్లా గవర్నర్ శనగన కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. సమావేశానికి వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్ట్ ప్రెసిడెంట్ వి.మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ ఉమ్మడి జిల్లాలో వాకర్స్ క్లబ్ కార్యకలాపాలపై చర్చించి, నడక ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి వివరించి మరింత ఎక్కువ మంది నడక వ్యాయామం చేసేలా ప్రోత్సాహం అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కౌన్సిలర్ ఎస్ఎం.అక్బర్, గవర్నర్ ఎలక్ట్ వై.సత్యనారాయణ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, విస్సాకోటేరు గ్రామానికి చెందిన మత్తి స్వరూపరాణి, భర్త: మత్తి జార్జిరాజు లకు చెందిన విశాఖపట్నం వారు జారీ చేసిన పాస్‌పోర్టు నెం. **L7636855 ఒరిజినల్ పాస్‌పోర్టు** ది.10-04-2023వ తేదీన ఇంటి దగ్గర నుండి రావి చెట్టు దగ్గరకు పాస్‌పోర్టు జిరాక్సు తీయించుటకు వెళ్ళి వచ్చుచుండగా మార్గమధ్యలో నా పాస్‌పోర్టు పడిపోయింది. నేను గమనించలేదు. తరువాత కవర్‌లో చూస్తే లేదు. వెనుకకు వెళ్ళి ఆ చుట్టు ఉన్న వారిని అడిదితే చూడలేదు అన్నారు. కావున నా ఒరిజినల్ పాస్‌పోర్టు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు సంప్రదించవలెను.

మత్తి స్వరూపరాణి
భర్త: మత్తి జార్జిరాజు, డో.నెం.4-394,
క్రిస్టియన్‌పేట, విస్సాకోటేరు,
పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.
సెల్: 90001 60073

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 416/2022

Plaintiff: Netteti Muneswara Rao
Defendant: Salepathi Nageswara Rao
TO:
Salepathi Nageswara Rao, S/o. Appa Rao, D.No. 4-46. Sali Peta, Unguturu Village, TPGPJCJC. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు దావా సమనులు పంపినను సదరు దావా సంగతులు తెలిసి ఉండి సదరు సమనులు తీసుకొనకుండా Evade చేయుచున్నందున Substitute Service ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు ఇచ్చి **ది.21-04-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున మీకు సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

PASUPULETI SRINIVAS
Tadepalligudem, Advocate for Plaintiff
06-04-2023. Tadepalligudem.

In The Court Of The 1st Additional Junior Civil Judge :: Tanuku

O.S.No. 547/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ***...Plaintiff***
VS
Donga Rama Krishna another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) దొంగ రామకృష్ణ, తండ్రి: ముసలయ్య, హిందువు, పురుషుడు, 62 సం॥లు, డో.నెం. 24-15-18, పాలకొల్లు, పాలకొల్లు JCJC.
2) దొంగ లక్ష్మి, భర్త: రామకృష్ణ, హిందువు, స్త్రీ 59 సం॥లు, డో.నెం. 24-15-18, పాలకొల్లు పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.18-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SANKHAR
Advocate, Tanuku.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 288/2022

Plaintiff: State Bank of India, Main Branch, Tadepalligudem.
Defendant: Bommanaboina Srinivasarao
TO:
Bommaboina Srinivasarao, S/o. Nageswara rao, D.No. 3-34, Ramachandra puram Village, Near Korukollu, Mudinepalli Mandalam, Mudinepalli JCJC.

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు దావా సమనులు పంపినను సదరు దావా సంగతులు తెలిసి ఉండి సదరు సమనులు తీసుకొనకుండా Evade చేయుచున్నందున Substitute Service ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు ఇచ్చి **ది.01-05-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున మీకు సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

PASUPULETI SRINIVAS
Tadepalligudem, Advocate for Plaintiff
06-04-2023. Tadepalligudem.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku

O.S.No. 558/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ***...Plaintiff***
VS
Thonta Kanaka Lakshmi another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) తొంట కనకలక్ష్మి, భర్త: మోహనరావు, హిందువు, స్త్రీ, 41 సం॥లు, డో.నెం. 4-52, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2) వేముల బాలఫణి, తండ్రి: యర్రియ్య, హిందువు, పురుషుడు, 38 సం॥లు, డో.నెం. 4-125, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.18-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SANKHAR
Advocate, Tanuku.

నోటీసు

మహారాజశ్రీ తణుకు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం. 77/2002
ఇన్ ఓ.ఎస్.నెం. 274/2019

పిటీషనరు: కొవ్వూరి వీరారెడ్డి
మరియు
రెస్పాండెంటు: తాడేపల్లి కోటేశ్వరరావు (డైడ్ 20-05-2021) మరియు ఇతరులు

3వ రెస్పాండెంటు /2వ ప్రపోజర్ పార్టీ

Kolla Jyothi @ Asha Jyothi, W/o. Anil Srinivas, D.No. 1/21-A, Tekkivarigudem (V), Lakkavaram, Jangareddydugem Mandal, W.G.Dist.

పై నెంబరు గ్రంధములో 3వ రెస్పాండెంటుగా మిమ్ములను చేర్పించుటకు దాఖలు చేసుకున్న పిటీషను వాయిదా తేదీ **ది.04-05-2023న ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు పై కోర్టులో హాజరు కావలెను.** లేని ఎడల శ్రీ కోర్టు వారు మీ కేసును పరోక్షముగా తీర్మానించగలరని తెలియజేయడమైనది.

K.V.K.SARMA
Tanuku, Advocate, Tanuku.
16-4-23. Cell: 83094 10669

In The Court Of The 1st Additional Junior Civil Judge :: Tanuku

O.S.No. 192/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Pithani Durga another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) పితాని దుర్గ, భర్త: శ్రీను, హిందువు, స్త్రీ, 37 సం॥లు, డో.నెం. 24-15-12, పాలకొల్లు, పాలకొల్లు JCJC.
2) వేముల శ్రీనివాసు, తండ్రి: భాస్కరరావు, హిందువు, పురుషుడు, 39 సం॥లు, సాయినగర్, పాలకొల్లు పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.18-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి :: ఏలూరు

ఐ.ఎ.నెం. 415/2022,
ఐ.ఎ.నెం. 416/2022,
అండ్ ఐ.ఎ.నెం. 417/2022
ఓ.ఎస్.నెం. 397/2016

బిట్వీన్:
వీరమల్లు భారతీజ్యోతి ***...పిటీషనరు /వాది***
మరియు
కటికర్ల రామచంద్రరావు వగైరా
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

పిటీషనరు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల 3 పిటీషన్స్‌లలో 9వ రెస్పాండెంటు అయిన కటికర్ల రోజ, తండ్రి: లేటు చంచయ్య, రిప్రజెంటెడ్‌బై ఆమె తల్లి గార్డియన్ కటికర్ల రామలక్ష్మి, భర్త: లేటు చంచయ్య, చాకలి బజార్, హైస్కూల్ రోడ్, కామవరపుకోట, కామవరపుకోట మండలం, ఏలూరు జిల్లా వారికి పై కోర్టులో **ది.25-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను.** లేని ఎడల సదరు 3 పిటీషన్స్ ఏకపక్షముగా విచారణ చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు, అడ్వకేట్స్, శ్రీరామనివాస్,
16-4-23. ఏలూరు, ఏలూరు జిల్లా.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku

O.S.No. 279/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Arepalli Swarna Kumari another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) ఆరేపల్లి స్వర్ణ కుమారి, భర్త: నరసింహం, హిందువు, స్త్రీ, 58 సం॥లు, డో.నెం. 10-39/2, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2) వేముల యర్రియ్య, తండ్రి: సూరన్న, హిందువు, పురుషుడు, 53 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.18-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SANKHAR
Advocate, Tanuku.

In The Court Of The 1st Additional Junior Civil Judge :: Tanuku

O.S.No. 559/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ***...Plaintiff***
VS
Pajjuri Surya Kumari another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) పజ్జూరి సూర్యకుమారి, భర్త: కాంతారావు, హిందువు, స్త్రీ, 64 సం॥లు, డో.నెం. 5-68, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2) వేముల స్మిత, తండ్రి: భాస్కరరావు, హిందువు, స్త్రీ 36 సం॥లు, డో.నెం. 22-5-8, సాయినగర్, పాలకొల్లు పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.18-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SANKHAR
Advocate, Tanuku.

నోటీసు

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం. 64/2022
ఇన్ ఓ.ఎస్.నెం. 31/2019

బిట్వీన్:
సోడసాని హిమకృష్ణ ***...డి. హెచ్. ఆర్***
మరియు
1) కొండ సహదేవుడు
2) కొండ గంగాభవాని ***...జె.డి.ఆర్స్***

టు:
1) కొండ సహదేవుడు, తండ్రి: మునియ్య, వయస్సు 51 సం॥లు, ఎన్.ఎం.ఐ. బోర్డు స్కూల్ దగ్గర, అడవికొలను, నిడమర్రు మండలం, T.P.G. P.J.C.J. ఏలూరు జిల్లా.
2) కొండ గంగా భవాని, తండ్రి: మునియ్య, స్త్రీ, వయస్సు 45 సం॥లు, ఎన్.ఎం.ఐ. బోర్డు స్కూల్ దగ్గర, అడవికొలను, నిడమర్రు మండలం, T.P.G. P.J.C.J. ఏలూరు జిల్లా.

పై నెంబరు గల గ్రంధములో మీకు కోర్టు వారు U/O 21 Rule 22 మరియు U/O 21 Rule 54 CPC ప్రకారం నోటీసులు పంపించినప్పటికి మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం మీకు ఇందుమూలముగా నోటీసులు జారీ చేయడమైనది. ఇందుపై **ది.09-05-2023వ తేదీన పై కోర్టు వారు సమక్షంలో ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీయొక్క అభ్యంతరములను తెలియపరుచుకొనవలెను.** లేని ఎడల కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానింబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసు జారీ చేయడమైనది.

తోట వెంకట సత్యనారాయణ
వడ్లాని తేజ, అడ్వకేట్స్,
తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం.
15-4-2023 సెల్: 99482 43686